సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



శేరిలింగంపల్లి: నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరమని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శుక్రవారం ఆయన శేరిలింగంపల్లి గోపీనగర్‌కు చెందిన పుట్ట శకుంతల వైద్య ఖర్చులకు గాను మంజూరైన రూ.2.50 లక్షల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, రాజునాయక్, వేణు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయ వార్షికోత్సవం

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధి శివమ్మ కాలనీలోని రామాలయం నాలుగవ వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, రాజేష్ చంద్ర, కాశీనాథ్ యాదవ్, ఆలయ చైర్మన్ రామచందర్ పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

గచ్చిబౌలి: అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేను ఆయన జోనల్ కార్యాలయంలో శుక్రవారం కలిశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ హేమంత్‌ను సన్మానించిన ఎమ్మెల్యే గాంధీ

విద్యతో పాటు నైపుణ్యం అవసరం

హెచ్‌సీయూ వీసీ ప్రొ.బీజేరావు



సమావేశంలో వీసీ బీజేరావుకు జ్ఞాపికను అందిస్తున్న నిర్వాహకులు

రాయదుర్గం: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలు నేర్చుకొనేలా, నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించేలా ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించాలని హెచ్‌సీయూ వైస్‌చాన్సలర్ బీజేరావు పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం–2020 దార్శనికతకు అనుగుణంగా హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లోని విద్యా సాంకేతిక విభాగం, న్యూఢిల్లీలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ) సహకారంతో సీబీఎస్‌ఈ ప్రిన్సిపాళ్లకు రెండు రోజుల ఎక్స్‌పోజర్ విజిట్ ప్రోగ్రామ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనలో కూడా మార్పులు చేసి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా చూడాలని సూచించారు. చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారిని శక్తివంతం చేయడంలో ప్రిన్సిపల్స్ కీలక పాత్ర పోషించాలన్నారు. హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె సునీతారాణి మాట్లాడుతూ విలువల ఆధారిత విద్యను అందించాల్సిన బాధ్యత ప్రిన్సిపల్స్‌దేనన్నారు.ప్రొ.రాజశేఖర్ మాట్లాడుతూ వృత్తి పరమైన , ఉపాధి డిమాండ్లతో కూడిన విద్యను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు .మాజీ వీసీ అప్పారావు, విద్య, విద్యాసాంకేతిక విభాగాధిపతి ప్రొఫెసర్ మధుసూదన్ , స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ ప్రొ. రమేష్ కుమార్ మిశ్రా, కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ రావుల కృష్ణయ్య ప్రసంగించారు.

పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది

'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వరరావు



శారదాదేవిని సత్కరించిన డైరెక్టర్ డా.రామేశ్వరరావు, అధికారులు

రాయదుర్గం: సేవే పరమావధిగా పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ) డైరెక్టర్ డా. రామేశ్వరరావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని 'ఎస్కీ'లో 33 ఏళ్ల పనిచేసి పదవీ విరమణ చేసిన శారదాదేవిని శుక్రవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఎస్కీ' స్థాపించిన కొత్తలో ఉద్యోగంలో చేరిన శారదాదేవి ఎస్కీ అభివృద్ధిలో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో 'ఎస్కీ'లోని వివిధ విభాగాల హెడ్స్ డాక్టర్ వెంకట్‌రెడ్డి, చంద్రకళ, అశోక్, కాలేజ్ చీఫ్ ఎస్ లక్ష్మీకాంతరావు, రాజారావు, సరస్వతి, రఘువీరారెడ్డి పాల్గొన్నారు.

రోజూ వ్యాయామం చేయాలి

కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్: డివిజన్ పరిధిలోని నాగార్జున ఎన్‌క్లేవ్ కాలనీ పార్కులో ఏషియమ్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శుక్రవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ నడక, వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పద్మనాభయ్య, హనుమారెడ్డి, కాలనీవాసులు రామకృష్ణవర్మ, రమణారెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్ విద్యుత్ ప్రమాదాలు అధికం

రాయదుర్గం: విద్యుత్ ప్రమాదాలు జరిగితే తక్షణం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని 'ఎస్కీ'లో బెంగళూరు ఎలక్ట్రిక్ సప్లై కంపెనీ, పవర్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ ఆఫ్ ఉత్తరాఖండ్, వెస్ట్ బెంగాల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, సట్లెజ్ జల విద్యుత్ నిగమ్ లిమిటెడ్ సంస్థల నుంచి శిక్షణ కోసం వచ్చిన ఉద్యోగులకు మాదాపూర్ అగ్నిమాపక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు లైట్లు, ఫ్యాన్స్, ఏసీలు, మొబైల్‌ఫోన్ చార్జింగ్‌లు మనుషుల నిత్య జీవితంతో భాగమయ్యాయన్నారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటే వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందిస్తే నష్టాన్ని నివారించవచ్చన్నారు. ఎక్కువగా షార్ట్ సర్క్యూట్ ద్వారా విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు, అవగాహనతో ప్రమాదాలను ఎదుర్కోవచ్చన్నారు అనంతరం మాదాపూర్ అగ్నిమాపక కేంద్రం అధికారుల పర్యవేక్షణలో ప్రమాదాలు జరిగిన సమయంలో చేపట్టాల్సిన చర్యలను డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కరీం, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ప్రశాంత్ పర్యవేక్షణలో సిబ్బంది ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్కీ పవర్ అండ్ ఎనర్జీ హెడ్ విద్యాసాగర్, డాక్టర్ విద్యాసాగరరావు, శ్రీకాంత్, శారదాదేవి, సరస్వతి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

2047 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

పటాన్‌చెరు: నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం చిన్నకంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని పేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ యాదగిరి, గృహనిర్మాణ శాఖ డీఈ రవీందర్, గ్రామీణ నీటి పారుల శాఖ డీఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చందానగర్: చందానగర్ సెక్షన్ పరిధిలోని హఫీజ్‌పేట్, మదీనాగూడ, పాపిరెడ్డి సబ్ స్టేషన్‌ల పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ దీప్తి పేర్కొన్నారు.

- ఇంద్రారెడ్డి కాలనీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 9.00 గంటల నుంచి 10.00 వరకు ఇంద్రారెడ్డి కాలనీ, బీహెచ్‌ఈఎల్ హెచ్‌ఐజీ, ఉషోదయా ఎన్‌క్లేవ్, మైత్రీనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
- మార్తాండనగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి 11.00 వరకు మార్తాండనగర్, న్యూ హఫీజ్‌పేట్ ఏరియాలలో ..
- హనుమాన్ టెంపుల్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.00 గంటల వరకు మదీనాగూడ విలేజ్ కొంతభాగం, మదీనాగూడ ఏరియాలలో వి..
- మార్కెట్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 గంటల నుంచి 11.00 గంటల వరకు సీఎం తోట, శిల్పా గార్డెన్, ప్రేమ్‌నగర్ బి బ్లాక్, వెసెల్లా ఉడ్స్ హెటీ సర్వీస్ ప్రాంతాలలో..
- ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 3.30 గంటల వరకు ఆర్టీసీ కాలనీ, మదీనాగూడ ల్యాండ్‌మార్కు రెసిడెన్సీ ప్రాంతాలలో ..

వేమనకాలనీ సెక్షన్‌లో..

వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో.. కెఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్ పరిధిలో ఉదయం 9.00 నుంచి 11.00 గంటల వరకు కెఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్, రోడ్డు నెంబర్లు 1,3,5,7,11,13 ఏరియాలలో ..

- ఇక్రిశాట్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 9.00 గంటల నుంచి 11.00 గంటల వరకు అయ్యప్ప టెంపుల్, ఆర్వీ నిర్మాణ్, కెఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్, అపర్ణా రోడ్డు ప్రాంతాలలో..
- శంకర్‌నగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు చందానగర్ పోలీస్‌స్టేషన్, గౌతమీ నగర్, శిల్పా ఎన్‌క్లేవ్ ఏరియాలలో ..
- శ్రీరాంనగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు బీఎస్‌ఎన్‌ఎల్ ఆఫీస్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, శ్రీరాంనగర్ ఏరియాలలో..
- సీబీఆర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు సీబీఆర్ ఎస్టేట్స్, శ్రీ దుర్గా ఏరియా, జీహెచ్‌ఎంసీ పార్కు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

మియాపూర్‌లో..

మదీనాగూడ సబ్ స్టేషన్ పరిధిలో.. ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు కృషినగర్, ప్రశాంత్‌నగర్, రాఘవేంద్ర మిత్రా అపార్ట్‌మెంట్స్, రాఘవేంద్ర పాంచజన్య అపార్ట్‌మెంట్స్, జనప్రియ వెస్ట్‌సిటీ, కృష్ణసాయి ఎన్‌క్లేవ్, ఎంఏనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

శేరిలింగంపల్లిలో..

- 11 కేవీ ఎన్‌టీఆర్‌నగర్ ఫీడర్ పరిధిలో మ. 3 గంటల నుంచి 5 గంటల వరకు గోపన్‌పల్లి తండా, గోపన్‌పల్లి, ఎన్‌టీఆర్ నగర్‌లలో..
- 11 కేవీ జవహర్ నవోదయ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల వరకు నల్లగండ్ల హుడా కాలనీ, జవహర్ నవోదయ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని నల్లగండ్ల ఏఈ వెంకట్‌నారాయణరెడ్డి తెలిపారు.

త్వరలో 3 సబ్‌స్టేషన్లు ప్రారంభం

- ఐలాపూర్‌లో రూ.100 కోట్లతో 220/33 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి కసరత్తు
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని డీఈలు, ఏడీఈ లతో విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇనుప స్తంభాలు తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు వేలాడుతుంటే కొత్త లైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నూతనంగా రామచంద్రాపురం, అమీన్‌పూర్ గోశాల, చక్రపురి కాలనీల పరిధిలో 15 కోట్ల రూపాయలతో 33/11 కెవి సామర్థ్యంతో సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తైందని అతి త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు పటాన్‌చెరు మండలం పోచారం, సింఫనీ కాలనీ, రామేశ్వరం బండ, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం పరిధిలో 33/11 కెవి సబ్ స్టేషన్‌ల పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. తెల్లాపూర్ పరిధిలో 33/11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణ దశలో ఉందని తెలిపారు.అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో భవిష్యత్తు అవసరాల కోసం. ఐలాపూర్ పరిధిలో 100 కోట్ల రూపాయలతో 220/33 కెవి సబ్ స్టేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టులో భాగంగా రామచంద్రాపురం, భారతీ నగర్, పటాన్‌చెరు డివిజన్‌ల పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటుకు సర్వే చేయనున్నారని తెలిపారు. డీఈ భాస్కరరావు, ఏడీఈలు సంజీవ్, దుర్గా ప్రసాద్, తులసీరామ్ పాల్గొన్నారు.